## సెలవు దినాల్లోనూ పనే...పని

ఉపాధ్యాయులతో పని చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు....

ట్టించుకోని అధికారుల నిర్లక్ష్య వైఖరి

7 లో











17వ వసంతంలోకి...

నేటి దినపత్రిక

# సూర్య

## ఎన్టీఆర్ - కృష్ణా

ఆదివారం 11 ఆగస్టు 2024 పేజీలు 8





### అవగాహన కల్పించే..

# సైబర్ సోల్జర్స్



టెక్నాలజీ మనకు ఉపయోగపడాలి

- మన మనుగడకే ప్రశ్నార్థకంగా మారకూడదు
- దేశంలో 24 శాతం వరకు పెరిగిన సైబర్ నేరాలు
- రాష్ట్ర హోం మినిస్టర్ వి.అనిత
- నేరం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేయాలి
- పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు
- అవగాహనతోనే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందాలి
- కలెక్టర్ జి.సృజన
- ఇంటర్నెట్ ప్లాట్ ఫామ్‌ని బాధ్యత వాడుకోవాలి
- మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్
- పోలీస్ కమిషన్ మంచి కార్యక్రమం చేపట్టారు
- తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్
- ప్రజల్లో చైతన్యంతో సైబర్ నేరాలు తగ్గుతాయి
- సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

(విజయవాడ క్రైం, మేజర్ న్యూస్)

భవిష్యత్తులో భావితారాలవారు ఈ సైబర్ క్రైమ్‌లో మోసపోకుండా ఉండటానికి అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం, వారిద్వారా కొన్ని లక్షల మందికి అవగాహన కల్పించడానికి సైబర్ సోల్జర్స్ ని ఏర్పాటు చేసే మంచి కార్యక్రామానికి శ్రీకారం చుట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మినిస్టర్ వి.అనిత అన్నారు. సైబర్ నేరాలపై ప్రజలలోభారీ ఎత్తున అవగాహన కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకు వచ్చేందుకు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం నుండి బెంజ్ సర్కిల్ వరకు సైబర్ క్రైమ్ అవేర్నెస్ వాక్తాన్, బెంజ్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మినిస్టర్ వి.అనిత పాల్గొని సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలలో అవగాహన కల్పించడానికి 16 రకాల సైబర్ మోసాలపై అవగాహన, ఫిర్యాదుల కోసం రూపకల్పన చేసిన యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న టెక్నాలజీ మనకు ఉపయోగపడాలి కాని అదికొత్తపుంతలు తొక్కి మన

మిగతా 2లో

కాన్ఫరెన్స్ హాల్



## 13న రానున్న మందా కృష్ణ మాదిగ

7

- లక్షలాది మందిగా విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాలి
- ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ పిలుపు

# అవగాహన కల్పించే సైబర్ సోల్జర్స్



(మొదటిపేజీ తరువాయి)

మనుగడకే ప్రస్నార్థకంగా మారే పరిస్థితి రాకూడదు అని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, 4 నెలల్లోనే దేశవ్యాప్తంగా రూ.1730 కోట్లకు సైబర్ నేరాలకు పాల్పడ్డారన్నారు. దేశంలో 24 శాతం వరకు సైబర్ నేరాలు పెరిగాయని, నిత్య జీవితంలో వినియోగించే అనేక యాప్‌ల ద్వారా మోసాలు జరుగుతున్నాయని, యాప్‌లకు మనమిస్తున్న సమస్త సమాచారం ఒక్క క్లిక్‌తో మోసానికి దారితీస్తుందని, రాష్ట్ర స్థాయిలో సైబర్ సమన్వయ బృందం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి జిల్లాలోనూ సైబర్ సెల్ చురుగ్గా పనిచేయాలని తెలియజేసారు. సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పర్యవేక్షణలో డి.సి.పి. గౌతమి షాలి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ ఏ.సి.పి. తేజేశ్వరరావు, వారి సిబ్బందితో కలిసి పోలీస్ కమీషనరేట్ పరిధిలో సైబర్ నేరాలను అరికట్టాలని, ప్రజలందరిని సైబర్ సిటిజన్స్ గా తయారు చేయాలనే లక్ష్యంతో బృహత్తర ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందన్నారు.

### నేరం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేయాలి

**పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు**




పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... రోజుకు 5 నుంచి 6 సైబర్ నేరాల ఫిర్యాదులు అందుతున్నాయని, విద్యార్థులు, వైద్యులు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు.. ఇలా చాలామంది మోసపోతున్నారని, సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కు ఫోన్ చేయాలని, జాతీయ స్థాయిలో సైబర్ క్రైమ్ పోర్టల్ మోసగాళ్ల ఆర్థిక లావాదేవీలను నిలిపివేస్తుందని, 1930 పోర్టల్‌కు 98 బ్యాంకులతో అనుసంధానం ఉందని, సైబర్ మోసాల అవగాహన మహాయజ్ఞాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిదిలో సైబర్ నేరాలపై ప్రజలలోభారీ ఎత్తున అవగాహన కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకు వచ్చేందుకు వినూత్న పద్ధతిలో ముందుకు పోవడానికి 200 సైబర్ కమాండోలను, కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి వారిలో ఆసక్తి కలిగిన 2000 మంది వరకు సైబర్ సోల్జర్స్ గా తీసుకోవడం జరిగిందని, మరో మూడు నెలల కాలంలో మూడు లక్షల మంది సైబర్ సోల్జర్స్ ను తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం జరుగుతుందని, వీరందరూ వారి ఏరియాలోని ప్రజలకు సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతాయి, సైబర్ నేరానికి గురికాకుండా ఉండాలంటే ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? నేరం జరిగిన పక్షంలో ఏ విధంగా 1930 కు ఫిర్యాదు చెయ్యాలి? సైబర్ కమండోలు, సోల్జర్స్ ద్వారా సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ప్రజలలో అవగాహన కల్పిచడం మొదలగు విషయాలపై ప్రజలను చైతన్య పరిచి వారిని సైబర్ సిటిజన్స్ గా మార్చడం చేస్తారని తెలియజేశారు.

### అవగాహనతోనే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందాలి : కలెక్టర్ జి.సృజన

మారుతున్న అవసరాలను బట్టి లైఫ్‌లో ఎన్నో మార్పులు వస్తుంటాయి, అలాగే పోలిసింగ్‌లో కూడా మార్పులు వస్తున్నాయని కలెక్టర్ జి.సృజన అన్నారు. ఇంతకుముందు మన జీవితంలో అంతగా లేని టెక్నాలజీ ఇప్పుడు విడదీయరాన్ని సంబంధంగా మన అందరి జీవితాల్లో ముడిపడి ఉందని, సులభతరమవుతున్న సాంకేతిక పరిజ్ఞానం అంతే నష్టాలను తెచ్చిపెడుతుందని, మన తెలియని తనాన్ని, అజాగ్రత్తని, అశ్రద్ధను ఆసారాగా చేసుకుని మనల్ని మోసం చేసి సైబర్ నేరాలు చేస్తున్నారు. అవగాహనతోనే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందగలమని, చాలా మంచి ఆలోచన చేసిన పోలీస్ కమిషనర్‌కి అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, ఏదైతే శాస్త్రీయ పరిజ్ఞానం ఉందో అది ప్రజల






జీవితాన్ని సులభతరం చేస్తుందో దాన్ని ఎక్కువ ఫోకస్ చేసే విధంగా మనం దరం కూడా అందరం కూడా కార్యకర్తలుగా ఉండాలని ఆమె తెలియజేశారు.

### ఇంటర్నెట్ ప్లాట్ ఫామ్‌ని బాధ్యత వాడుకోవాలి

**మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్**

మీ అందరికి తెలుసు పేస్ బుక్, ట్విటర్, ఇన్స్టాగ్రం, వాట్స్ యాప్, అన్నిటిలో ఎకౌంటు ఉండటమే గర్వంగా భావిస్తున్నామని మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ అన్నారు. ఎవరి దగ్గరైన లేదు అంటే ఎందుకు లేదు మీరు కూడా ఇన్స్టాల్ చేసుకోవచ్చు కదా. లింక్ లు వచ్చిన వాటిని ఓపెన్ చెయాలా లేదా అనేది మన చేతులలోనే ఉంది దయచేసి మనకున్న ఆన్ లైన్ ప్లాట్ ఫాం ఏదైతే ఉందో అది మన లైఫ్ ని ఈజీ చేయడానికి ఉంది కాని దుర్వినియోగం చేయడానికి చాల మంది చూస్తున్నారు. ఇది ఒక రెస్పాన్సిబుల్గా ఈ ఇంటర్నెట్ ప్లాట్ ఫామ్ ని వాడుతామని ఈరోజు ఓత్ తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ నేపథ్యంలో ఈ రోజు విజయవాడ పోలీస్ కమిషనర్ మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలియజేశారు.

### పోలీస్ కమిషన్ మంచి కార్యక్రమం చేపట్టారు : ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

సైబర్ క్రైమ్ ప్రతి రోజు మనకు తెలిసిన వాళ్ళ దగ్గర వింటూ ఉంటాం, ఫోన్ లో మాట్లాడుతూనే డబ్బులు పోగొట్టుకుంటున్నారని ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. స్మార్ట్ ఫోన్ ద్వారా ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అదే సమయంలో అనేక రకమైన ఇబ్బందులు కూడా ఎదుర్కోవడం జరుగుతుంది కావున ప్రతి విషయంలో అవగాహన కలిగి ఉండాలి, ఇవాళ చాలా మంచి కార్యక్రమం మన సీ.పీ. చేస్తున్నారు. ఎందుకంటే చాలామంది డబ్బులు పోగొట్టుకున్నవారు ఉన్నారు, దానికి ముగింపు పలుకుతామో లేదోగాని ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తే కొంతవరకు వాటిని అడ్డుకోవచ్చని, ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరు పది మందికి దీనిపై అవగాహన కల్పించాలి తెలియజేశారు.



### ప్రజల్లో చైతన్యంతో సైబర్ నేరాలు తగ్గుతాయి

**సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**

చాలా సంతోషం ఈ రోజు ఒక మంచి కార్యక్రమం విజయవాడ పోలీస్ కమిషనర్ ముందుకు తీసుకు వచ్చినందుకు, ఫిర్యాదు వచ్చిన తరువాత పరిష్కరించేకన్నా ఫిర్యాదులు రాకుండా ప్రజలలో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ రోజు సైబర్ సోల్జర్స్ అని కళాశాల విద్యార్థినీ విద్యార్థులను నియమించడం, వీరందరూ కూడా వారి చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించడం వలన కొంతవరకు సైబర్ నేరాలను నివారించవచ్చు అని, అవగాహన వలన ప్రజల్లో చైతన్యం వచ్చి చాలా వరకు సైబర్ నేరాలు తగ్గుతాయి అని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలియజేశారు. అనంతరం ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం నుండి బెంజ్ సర్కిల్ వరకు సుమారు 2500 మందితో వాక్తాన్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు గౌతమి షాలి, ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి, టి.హరికృష్ణ, కే.చక్రవర్తి ఏ.డి.సి.పి.లు, ఏ.సి.పి.లు, అధికారులు, సిబ్బంది, 2000 మంది సైబర్ సోల్జర్స్ పాల్గొన్నారు.









# మొదటి ఏరో-లౌంజ్ సీట్స్ ఫీచర్ కలిగిన మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ సీయూవీ-ఎంజి విండ్సర్

**విజయవాడ, ఆగస్టు 9, మేజర్ న్యూస్ :** ఎంతగానో అంచనా వేయబడిన క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ (సీయూవీ) – ఎంజి విండ్సర్ తమ విభాగంలోనే తొలిసారి ఏరో–లౌంజ్ సీట్స్‌తో విలాసం, సౌకర్యాలతో నిరంతరంగా కలిసిపోయింది. ఎంజి విండ్సర్ యొక్క ప్రత్యేకమైన ఫీచర్లలో ఒకటి దాని 135ల్లీ వాలుతో, ఏరో–లౌంజ్ సీట్స్ సాటిలేని విలాసం, విశ్రాంతిలను అందించడానికి రూపొందించబడ్డాయి. నైపుణ్యవంతంగా రూపొందించబడిన రిక్లైన్ కోణం దూర ప్రయాణాల్లో అయినా లేదా సిటీలో డ్రైవ్ కోసం అయినా ప్రయాణికులు స్టైల్ గా విశ్రాంతి చెందడాన్ని నిర్థారిస్తుంది. విండ్సర్ కాజల్ యొక్క వైభవంతో తెలివైన సీయూవీ లో ప్రేరేపించబడిన, విశాలమైన కేబిన్ అందం, అనుకూలతల ప్రాధాన్యతలతో రూపొందించబడి ప్రశాంతత, సమృద్ధిల భావనను పెంచాయి. తెలివైన సీయూవీ దిగ్గజపు ఆర్కిటెక్చరల్ మాస్టర్ పీస్, రాచరీవి వారసత్వం–విండ్సర్ కోట యొక్క చిహ్నంతో ప్రేరేపించబడింది. అలాంటి దిగ్గజపు కోట, ఎంజి విండ్సర్ కళాత్మకమైన పనితనం, శ్రేష్టత, రాచరీవికి నిబద్ధతలను ప్రదర్శిస్తుంది. ప్రతి వివరానికి చూపించబడిన శ్రద్ధ ప్రపంచంలోనే ఈ అతి ఎక్కువగా ఆక్రమించబడిన కోటకు మరొక హాల్ మార్క్ గా నిలిచింది. ఎంజి విండ్సర్ ఈ శ్రేష్టతను ప్రతిబింబిస్తోంది. విండ్సర్ కోటలో ఉంచిన అదే స్థాయి ఆధికృత, విలాసాన్ని చూపించేలా కారులో ప్రతి అంశం ఖచ్చితంగా రూపొందించబడిందని నిర్థారిస్తుంది. భారతదేశపు రహదారులు అభివృద్ధి చెందడం కొనసాగుతున్నందున, సీయూవీ ల కోసం ఆవశ్యకత అభివృద్ధిపరంగా సంబంధితంగా మారింది. సీయూవీలు ఏరోడైన




మిక్ డిజైన్, విశాలమైన ఇంటీరియర్స్ యొక్క పరిపూర్ణమైన మిశ్రమం అందిస్తున్నాయి. రద్దీగా ఉండే పట్టణ రోడ్లు, చిన్న పట్టణాలలో ఇరుకుగా ఉండే ప్రదేశాల్లో ప్రయాణించడానికి వాటిని ఉత్తమమైన వాటిగా చేసాయి. వాటి విలక్షణత,, అనుసరణీయత వలన, సీయూవీలు రోజూ ప్రయాణించడానికి లేదా వారాంతాల్లో విహారాలకు కుటుంబాలు ప్రయాణించడాన్ని నిర్థారిస్తాయి. వాటి అత్యధిక గ్రౌండ్ క్లియరెన్స్ స్పీడ్ బంప్స్, గుంతలు, సమానంగా లేని ఉపరితలాలు పై మెరుగ్గా ప్రయాణించడానికి అనుమతి ఇస్తుంది, సాఫీ, మరింత సౌకర్యవంతమైన డ్రైవ్ ను కేటాయిస్తుంది.



## వయనాడ్ వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ విరాళాల సేకరణ

**జగ్గయ్యపేట ఆగష్టు 10 మేజర్ న్యూస్ :** కేరళలోని వయనాడ్ వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేరళలోని వరదల వలన ఎంతో ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని, ఇటువంటి సంఘటన జరగటం దురదృష్టకరమని బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు స్పందించి విరాళాలు అందజేసి వరద బాధితులను ఆదుకోవాలని కోరారు. కేరళలో జరిగిన విపత్తుపై కేంద్రం చూస్తూ ఊరుకోవటం దుర్మార్గమని తక్షణమే కేంద్రం స్పందించి ఈ విపత్తును జాతీయ విపత్తుగా గుర్తించి కేరళను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు కోట కృష్ణ, కాకనబోయిన లింగారావు, కాకనబయిన సుబ్బారావు, షేక్ మేరా సాహెబ్, షేక్ గౌస్ మయా, కోటా రవికుమార్, పుట్టం పుల్లారావు, షేక్ రేహమత్, షేక్ రిహాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘ కోశాధికారి, అవనిగడ్డ మాజీ ఉపసర్పంచ్ ఘంటశాల రాజమోహన్‌రావు(కన్నయ్య) అన్నారు. శనివారం ఆయన కన్నయ్య విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 2న తెలంగాణా అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విపక్షాలు సహకరిస్తే పొట్టి శ్రీరాముల విశ్వ విద్యాలయాన్ని సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వ విద్యాలయంగా మారుస్తాననడం సమంజసం కాదని అన్నారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములని, అటువంటి వారి పేరును తొలగించడం ఆయనను అవమానించడమే నన్నారు. సురవరం ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్ధం ఏదైనా ఒక ప్రాజెక్టుకు వారి పేరు పెట్టి సముచిత రీతిలో గౌరవించుకుందాం అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగాన్ని భావి తరాలకు తెలియచేసే విధంగా తెలుగు విశ్వ విద్యాలయానికి వారి పేరునే కొనసాగించాలని వాసవీ సేవా సమితి జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వానికి అన్నీ రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆర్యవైశ్య నాయకులు పొట్టి శ్రీరాముల పేరును మార్చకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఒప్పించాలన్నారు. విపక్షాలు సైతం పొట్టి శ్రీరాముల పేరు మార్పుకు సహకరించవద్దని కన్నయ్య మనవి చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఒప్పించి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం పేరును మార్చకుండా చొరవ తీసుకోవాలన్నారు.

## ఎర్రకాలవ సమస్యను పరిష్కరించండి

### హృదయ స్పందన సేవా సంస్థ మాణిక్యరావు వినతి



**జగ్గయ్యపేట ఆగష్టు10 మేజర్ న్యూస్ :** పట్టణంలో ఎర్రకాలవ సమస్య పరిష్కరించాలని హృదయ స్పందన సేవా సంస్థ అధ్యక్షుడు వేల్పుల మాణిక్యరావు కోరుతున్నారు. వర్షాకాలం కావటంతో తోడు పిచ్చి చెట్లు పెరిగి, దోమలు ఉధృతమై, మురుగునీరు వెళ్ళక దుర్గంధంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలో విష జ్వరాలు విజృంభించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించాలని ఆయన కోరారు.



## బాలికల వసతి గృహానికి 10 వేలు విలువ గల నిత్యావసరాలు వితరణ

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక భాస్కర పురంలోని ఎవిలిన్ గర్ల్స్ హోం కు సుమారు 10 వేల రూపాయల విలువ గల బియ్యం, నిత్యావసర సరుకులు వితరణ చేశారు. గత వారంలో గుడ్లవల్లేరు వాస్తవ్యులు వల్లూరు వెంకటేశ్వరరావు జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా హాస్టల్ కు విచ్చేసిన వల్లూరు సాయి శ్రీను, వారి మిత్ర బృందం బాలికల అవసరాలు తెలుసుకుని వెంటనే స్పందించి తోటి మిత్రుల సహకారంతో సేకరించిన నిత్యావసర సరుకులు హాస్టల్ బాలికలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, దాతలు వల్లూరు సాయి శ్రీను వారి మిత్రులు, సభ్యులు కనకరాజు, దీదీప్రసాద్, రామకృష్ణ, రిలాక్స్ ప్రసాద్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సన్ స్టార్ స్కూల్లో చెస్ పోటీలు కార్యక్రమం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్, సన్ స్టార్ స్కూల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా అండర్ 13, కృష్ణాజిల్లా అండర్ 9 జిల్లా స్థాయి బాల బాలికల విభాగములలో చెస్ పోటీలు సన్ స్టార్ స్కూల్లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలుత అండర్ –13 కేటగిరిలో బాలురు – 84, బాలికలు – 40, మొత్తం – 124 మంది పాల్గొన్నారు. వీరిలో బాలురు విభాగం నుండి ఈ లలిత్ కౌశిక్ ప్రథమ స్థానం సాధించారు. ఎం కార్తికేయ ద్వితీయ స్థానం సాధించారు. బాలికల విభాగం నుండి అట్లా అక్షయ ప్రథమ స్థానం సాధించారు. ఎం నాగ సుబ్రశ్రీ ద్వితీయ స్థానం సాధించారు. గెలుపొందిన బాల బాలికలను శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపిక చేశారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. వారితో పాటు పాల్గొన్న ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఆదివారం అండర్ –9 కేటగిరిలో బాల బాలికలకు రాష్ట్రస్థాయి చెస్ పోటీలను నిర్వహించనున్నామని పాత్రికేయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మచిలీపట్నం డివిజన్ అప్పా ప్రెసిడెంట్ జాన్, స్టార్ అకడమిక్ మెంటర్ శ్రీరామ్, డైరెక్టర్ అయ్యప్ప స్వామి, స్టార్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం.ఎల్. ఆదిత్య, సన్ స్టార్ స్కూలు ప్రిన్సిపల్స్, కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంపద తయారుచేయటంపై ప్రత్యేక దృష్టిసారించాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్:** గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, తడి పొడి చెత్త వేర్వేరుగా సేకరించటం, వర్మికంపోస్ట్ తయారీ చేయటం ద్వారా సంపద తయారు చేయటంపై సర్పంచ్లు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టిసారించాలని చల్లపల్లి, మోపిదేవి ఇన్చార్జి ఎంపీడీవోలు బూరేపల్లి అశోకుమార్, రామలింగేశ్వరరావు సూచించారు. సర్పంచ్లు, కార్యదర్శులకు మూడు రోజులుగా జరుగుతున్న శిక్షణా కార్యక్రమాల ముగింపు రోజైన శనివారం చల్లపల్లి సంపద తయారీ కేంద్రం వద్ద చల్లపల్లి, మోపిదేవి మండలాల సర్పంచ్లు, కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వర్మి కంపోస్ట్ తయారీ విధానాల గురించి శిక్షణా కార్యక్రమంలో తెలియచేశారు. చల్లపల్లిలో సంపద తయారీకేంద్రంలో వర్మికంపోస్ట్ తయారీ విజయవంతంగా జరుగుతోందనీ, సంపద కేంద్రం నిర్వహణలో చల్లపల్లిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. తడి, పొడి చెత్తలు వేర్వేరుగా సేకరించటం, నాడెపు పిట్లలో తడిచెత్తను 45 నుంచీ 60 రోజులు నిల్వ చేయటం, ఆ తర్వాత వర్మిపిట్లో వేయటం, పేడ.. పీచు.. ఎర్రలు వేసి గోనెసంచులు కప్పి వార్మి తయారుచేసే విధానాలను వివరణాత్మకంగా తెలియచేశారు. తయారు చేసిన వర్మికంపోస్టు కిలో పది రూపాయల చొప్పున విక్రయించి పంచాయతీకి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. ఇన్చార్జి ఎంపీడీవో బూరేపల్లి అశోక్, చల్లపల్లి కార్యదర్శి పివి. మాధవేంద్రరావులు ట్రైనింగ్ అధికారులుగా వ్యవహరించారు. చల్లపల్లి, లక్ష్మీపురం సర్పంచ్లు పైడిపాముల కృష్ణకుమారి, కొల్లూరు కోటేశ్వరరావులతోపాటు చల్లపల్లి, మోపిదేవి మండలాల్లోని సర్పంచ్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకి, మంత్రి రవీంద్రకి పాలాభి షేకం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మత్స్యకారుల జీవితాన్ని అతలా కుతలం చేసిన 217 జీవోని రద్దు చేయించిన మా నాయకులు కొల్లు రవీంద్రకి సిఎం చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలతో పాలాభి షేకం నిర్వహించారు.







# సేవా కార్యక్రమాల్లో దూసుకుపోతున్న విక్కుర్తి శ్రీనివాస్

### సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ....
### ప్రజల మన్ననలు పొందుతున్న విక్కుర్తి






**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విక్కుర్తి శ్రీనివాస్. ఇతని పేరు కృష్ణాజిల్లా రాజకీయాల్లో ఎక్కువగా వినిపిస్తున్న పేరు. అవనిగడ్డ నియోజకవర్గం నుండి ఓ సాధారణ కాంట్రాక్టర్‌గా తన ప్రస్తానాన్ని ప్రారంభించి మూడు దశాబ్ధాల అంకుటిత కృషితో పారిశ్రామిక వేత్తగా ఎదిగిన శ్రీనివాస్ అవనిగడ్డ నియోజకవర్గంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు నియోజకవర్గంలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. తీర గ్రామాల్లో సాగు నీటి సమస్య, త్రాగు నీటి సమస్య, రహదారుల సమస్య, వైద్య సేవలు, యువతకు ఉద్యోగ కల్పన ఇలా ఒక్కటేమిటి... సమస్య ఏదైనా నేడు నియోజకవర్గ ప్రజలకు సమాధానం శ్రీనివాస్ అన్న రీతిలో అవనిగడ్డ నియోజకవర్గంలో విక్కుర్తి సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. తాను ఎదగడం మాత్రమే అభివృద్ధి కాదు, సమాజానికి మంచి చేయగలగడమే నిజమైన అభివృద్ధి అని భావించే శ్రీనివాస్ గత 15 సంవత్సరాలుగా ఎంతో మందికి ఉద్యోగాలు ఇప్పించడంలోనూ, వైద్యం చేపించడంలోనూ సహకారం అందిస్తూ వచ్చారు. కనీస ప్రచారాన్ని కూడా కోరుకోకుండా ఆయన చేసిన సేవలు ఈ ప్రాంత ప్రముఖులందరికి తెలిసిన విషయమే. సుమారు దశాబ్ధంన్నర కాలం పాటు తెర వెనుక ఉండి ప్రజలకు సేవలందిస్తూ వచ్చిన శ్రీనివాస్ గత రెండు ఎన్నికల్లో నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నట్లు వార్తలు పెద్ద ఎత్తున వినిపించాయి. సంవత్సర కాలంగా తన పందాను మార్చుకుని నేడు సమస్య ఏదైనా సమాధానం శ్రీనివాస్ అన్న రీతిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**తీర గ్రామాల నీటి సమస్యల నుండి క్రీడా కుసుమాలను వెలికి తీసే వరకు :** నియోజకవర్గంలోని తీర ప్రాంత గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల ద్వారా కాంట్రాక్టర్‌గా ఎదిగిన శ్రీనివాస్ తన సేవా కార్యక్రమాలను కూడా తీర ప్రాంత గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాన్నే ప్రధాన ఎజెండాగా తీసుకున్నారు. నాగాయలంక మండలం, దీనదయాళ్‌పురం గ్రామ మంచినీటి పైప్‌లైన్లు ధ్వంశం అయ్యి గత 4 సంవత్సరాలుగా అక్కడ ప్రజలు త్రాగునీటి కోసం అల్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయి చివరకు తమకు సుపరిచితుడైన శ్రీనివాస్ దృష్టికి సమస్యను తీసుకువెళ్ళారు. వెంటనే స్పందించిన శ్రీనివాస్ సమస్యను పరిశీలించి సుమారు 4 కి.మీ దూరం పైప్‌లైన్ వేయించి దీనదయాళ్‌పురం గ్రామస్తుల దాహర్తిని తీర్చారు. నాగాయలంక మండలంలోని సొర్లగొంది గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను అక్కడి ప్రజలు శ్రీనివాస్ దృష్టికి వచ్చినదే తరుణంగా సొర్లగొందితో పాటు 5 గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యగా గ్రహించి నాలుగు ఎస్కిలేటర్లు పెట్టి ఏడు కి.మీ పొడవున గజంన్నర పైగా పూడిక పడిన పంట కాలువ పూడిక తీయించారు. దీంతో రైతుల సమస్య పరిష్కారం కాగా, క్రీడా ప్రియుడు అయిన శ్రీనివాస్ దృష్టికి అవనిగడ్డ క్రీడామైదానం సమస్య గురించి క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు చెప్పగా వెంటనే లక్ష రూపాయలు పైగా వెచ్చించి, క్రీడా మైదానంలోకి భారీ వాహనాలు వెళ్ళకుండా, రాత్రి సమయాల్లో అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా నూతనంగా గేటు ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ స్ధాయి పోటీలలో పాల్గొనే సత్తా ఉండి, ఆర్ధిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న గుంటూరు జిల్లా, నిజాంపట్నం మత్స్యకారుడు కొల్లాటి అశోక్ కుమార్‌కు లక్ష రూపాయలు ఆర్ధిక సాయం అందించగా, అశోక్ కుమార్ నార్త్ అమెరికాలో జరిగిన అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలలో పాల్గొని దేశానికి సిల్వర్ మెడల్ తీసుకువచ్చారు. అశోక్ కుమార్ చూపిన పోరాటం స్ధానికంగా యువతకు ఆదర్శం కావాలనే తలంపుతో అవనిగడ్డలో మరో కార్యక్రమం ఏర్పాటు చేసి 25 వేల రూపాయల నగదు బహుమతిని అశోక్ కుమార్‌కు అందచేశారు. ఇవి కాక గడిచిన 15 సంవత్సరాల కాలంలో సుమారు 3 వేల మంది యువకులకు తనకున్న పరపతిని ఉపయోగించి పలు కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పించారు.

**రాజకీయాలకు అతీతంగా సేవలు :** సామాజిక సేవా కార్యక్రమాలే కాక నిరుపేదలైన వారికి కావాల్సిన వైద్య సదుపాయాలు అందించడంలో విక్కుర్తి ముందు ఉంటారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా శ్రీనివాస్ దృష్టికి సమస్యలు తీసుకువెళితే వెంటనే భరోసా కల్పించడంలో విక్కుర్తిదే ముందడుగు. సేవా కార్యక్రమాల గురించి రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తున్న శ్రీనివాస్ అవేమి పట్టించుకోకుండా తనకు జెండాలు ముఖ్యం కాదని, ఆపన్నులకు సేవా చేయడమే తన ఎజెండా అని చెబుతూ రాజకీయాలకు అతీతంగా తన కార్యక్రమాలు చేసుకుని పోతున్నారు. గత ఎన్నికల్లో అవనిగడ్డ నియోజకవర్గం నుండి జనసేన పార్టీ తరుపున పోటీ చేస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అనూహ్న పరిణామాల నేపధ్యంలో విక్కుర్తి పోటీలో నిలవలేదు. సేవా కార్యక్రమాలు యదావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రజలకు సేవ చేయడమే రాజకీయం అంటే అని నమ్మే శ్రీనివాస్ సేవా కార్యక్రమాలు ఎలాంటి రాజకీయ పదవి లేకున్నా ప్రజలను మాత్రం ఆయన ఇంటి వైపు చూసేలా చేస్తున్నాయి.

# లక్షల క్యూసెక్ల నీరు సముద్రం పాలు

### చమురు యంత్రాలతోనే రైతులు వ్యవసాయం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఇరిగేషన్ అధికారుల అనాలోచిత విధానాలతో రైతులు మాత్రం చమురు యంత్రాలతోనే వ్యవసాయం చేయవలసిన పరిస్ధితులు ఏర్పాడాయి. మనకు ఎగువ రాష్ట్రాల్లో అధిక వర్షపాతం నమోదు అయ్యి జలాశయాలు అన్నీ నిండుకుండల మారడంతో ఎక్కువగా ఉన్న వరద నీటిని కృష్ణానదికి వదలడంతో కృష్ణమ్మ సముద్రుడి వైపు గత 4 రోజులుగా పరుగులు పెడుతూనే ఉంది. లక్షల క్యూసెక్ల నీరు సముద్రపు పాలవుతున్న వ్యవసాయ రైతాంగానికి మాత్రం పూర్తి స్ధాయిలో సాగు నీటిని అందించడంలో ఇరిగేషన్ అధికారులు విఫలం అవుతున్నారనే చెప్పాలి. దీనికి ఉదాహరణగా నియోజకవర్గంలోని కోడూరు మండలం, విశ్వనాధపల్లి గ్రామంలో రైతులు చమురు యంత్రాలపై ఆధారపడి వారి పంట పోలాల్లోకి సాగు నీటిని మల్లించుకోవాల్సిన పరిస్ధితులు ఏర్పాడ్డాయి. రైతులకు ఇరిగేషన్ అధికారులు సహకారం అందిస్తూ సముద్రపు పాలవుతున్న వరద నీటిని రైతులకు సక్రమంగా అందేలా పూర్తి స్ధాయిలో విడుదల చేయాలని దివి రైతాంగం కోరుతున్నారు.

# అంబేద్కర్ విగ్రహంపై దాడి హేయమైన చర్య



**మొవ్వ మేజర్ న్యూస్ :** విజయవాడ స్వరాజ్ మైదానంలో గత ప్రభుత్వం నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంపై చేసిన దాడి హేయమైన చర్య అని మొవ్వ అంబేద్కర్ యూత్ తీవ్రంగా ఖండించింది. శనివారం మండల కేంద్రమైన మొవ్వలు సెంటర్లో సెంటర్లో మొవ్వ గ్రామం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. విజయవాడ స్వరాజ్ మైదానంలో నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసి అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరును తొలగించడం పిరికిపందల చర్యగా భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే అప్పుడు జరిగిన అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలపై అప్పటి ప్రజాప్రతినిధుల పేర్లు ఆనవాయితీగా వస్తున్న విషయం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలపై దాడులు చేయటం కూటమి ప్రభుత్వం పతనానికి నాంది పలికినట్టు అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహాలకి రక్షణ కరువైతే సామాన్య ప్రజలకు ఏమి రక్షణ కల్పిస్తారని అంబేద్కర్ యూత్ ప్రతినిధులు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమాధి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యూత్ డిమాండ్ చేసింది. ఈ రాస్తారోకో కార్యక్రమంలో మొవ్వ గ్రామ అంబేద్కర్ యూత్ ప్రతినిధులు, స్ధానిక ఎంపీటీసీ సభ్యులు డి. బాపూజీ దాసరి శ్రీనివాస్, డి.రాజశేఖర్, రంగారావు, రాఘవ రాజు జీవన్ కే.వేణు టి.వేణు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లా సాహిత్య రంగంలో జాలువారిన ఆణిముత్యం ముదిగొండ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గత 40 సంవత్సరాలుగా మచిలీపట్నంలో సాహిత్య రంగంలో పేరు గడిచిన ముదిగొండ సీతారావమ్మ మరణం సాహిత్య రంగానికి తీరని లోటు అని అమరావతి సాహితీమిత్రులు సంస్థ అధ్యక్షులు రావి రంగారావు అన్నారు. శనివారం కవయిత్రి ముదిగొండ సీతారావమ్మ సంతాపసభ మచిలీపట్నం వివేకానంద మందిరంలో జరిగింది. ఈ సంద ర్భంగా రావి రంగారావు మాట్లాడుతూ ముదిగొండ సీతారావమ్మ పది సంవ త్సరాలు సాహితీ మిత్రుల సంస్థకు కోశాధికారిగా సేవలందించారని ఆమె తన రచనలలో బాల్యంలో సమాజానికి ఉపయోగపడే విషయాలు పై చేసిన కవితలు చైతన్యవంతం చేసినట్లు తెలియజేశారు. మధురకవి ముదిగొండ నాగ మల్లికార్జునరావు భార్యా గా మహిళల సమస్యలపై గళమెత్తిన సీతారా వమ్మ మరణం సాహిత్య రంగానికి చీకటి రోజు అని రావి రంగారావు అన్నా రు. సభకు అధ్యక్షత వహించిన మచిలీపట్నం సాహితీ మిత్రులు సంస్థ అధ్య క్షులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ గత తరానికి నేటి తరానికి మధ్య తన రచనలతో అనుసంధానం చేస్తు మహో న్నత కవితలు అందించినవారు ముదిగొండ అని అన్నారు. శతవధానం అష్టావధానంలలో ముది గొండ తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకున్నా రని అన్నారు. గుడివాడ సాహితి మిత్రులు సంస్థ అధ్యక్షులు, ప్రముఖ కవి వసుదా బసవేశ్వర మాట్లాడుతూ కృష్ణాజిల్లా సాహిత్య రంగంలో ముదిగొండ తనకంటూ ఒక పేజీని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఆమె రాసిన కవితలు చదివి వినిపించారు. ప్రముఖ రచయిత్రి వారణాసి సూర్యకుమారి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ముదిగొండతో కలిసి అనేక సాహిత్య సభల్లో పాల్గొనే అవకాశం తనకు దక్కిందని, సాహిత్య రంగంలో జాలువారిన ఆణిముత్యం ముదిగొండ అన్నారు. భారతీయ సాహితీ పరిషత్ అధ్యక్షులు కారుమూరి రాజేంద్రప్రసాద్, బావ తరంగణి ఎడిటర్ భవిష్య మాట్లాడుతూ ముదిగొండ కవితలు నేటి సమాజ స్థితిగతులకు దగ్గరగా ఉండేవని అన్నారు. మరో కవయిత్రి కొమ్మరాజు కనకదుర్గ కన్నీటితో ముదిగొండ పై వ్రాసిన పద్య కవితలు చదివి అశ్రు నివాళులు అర్పించారు. మచిలీపట్నం సాహితి మిత్రులు ఆధ్వర్యంలో ఆమెకుకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు మేడిశెట్టి యోగానంద రావు, అప్పినీడి పోతురాజు, రత్నకుమారి, ముదిగొండకాత్యాయని, ముదిగొండ తేజ, ముదిగొండ ధూర్జటి, న్యాయవాది జొన్నల వెంకట నాగరాజు సాహితిమిత్రులు సభ్యులు, ముదిగొండకుటుంబ సభ్యులు వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 57 వ వారంతో ముగిసిన అన్నసంతర్పణ కార్యక్రమం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసైనికుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్ర మం 57వ వారం కొనసాగింది. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆద్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం అవనిగడ్డ, కోడూరు రోడ్డులో గల పెట్రోల్ బంక్ వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 57 వ శనివారం కరెంటు వీరయ్య జ్ఞాపకార్ధం వారి మనువడు చింటు ఆర్థిక సహకారంతో అన్నదానం చేశారు. ఈ అన్నసంతర్పణ కార్య క్రమంలో 200 మందికి పైగా నిరుపేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. గరికిపాటి రామ్ వివేక్‌ల మిత్రబృందం ప్రతి శనివారం అవనిగడ్డలో డొక్కా సీతమ్మ పేరు మీద 57 శనివారాలు నిర్విర్యామంగా భోజన సదుపాయాలు కల్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ ఈ కార్యక్రమం మొదలు పెట్టడానికి కారణం జనసేన పార్టీని జనంలోనికి తీసుకువెళ్ళేందుకు ఆ మహాతల్లి డొక్కా సీతమ్మ స్ఫూర్తితో అన్నదాన కార్యక్రమం మొదలు పెట్టామని మహాతల్లి గొప్పతనాన్ని ప్రజలకు తెలియచేస్తూ జనసేన పార్టీ గెలుపు కోసం మా వంతు కృషి చేశామన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృషితో పాఠశాల విద్యార్ధులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, డొక్కా సీతమ్మ అన్నదాన క్యాంటిన్‌లు మొదలు అవ్వనున్నాయన్నారు. అనుకున్న లక్ష్య సాధనలో విజయం సాధించామని ఇక్కడితో ఈ కార్యక్రమానికి ముగింపు పలకనున్నట్లు, ఈ కార్యక్రమానికి సహకరించిన అన్నదాతలకు, మిత్రబృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సిలు బొప్పన బాబు, మద్దెల అజయ్ కుమార్, కొప్పనాతి సాయి బాబు, గుడివాక రామాంజనేయులు,మాదివాడ కుటుంబరావులతో పాటు పలువురు జనసైనికులు పాల్గొని వారి సేవలందించారు.

# గ్రామ పంచాయతీల నిర్వహణపై శిక్షణ



**పెనుగంచిప్రోలు మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతి సర్పంచులు,పంచాయతి కార్యదర్శులకు రెండవ రోజు పంచాయతి నిర్వహణ (పరిపాలన) విషయం పై శిక్షణ కార్యక్రమం (రిఫ్రెషర్) జరిగింది. ముఖ్యంగా ఈ రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో గ్రామ పంచాయతి పారిశుధ్య కార్యక్రమాలు పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతిగ్రామం పరిశుభ్రంగా ఉండాలి అంటే ఎస్డబ్ల్యూపిసి షెడ్ నిర్వహణ చెయ్యాలి దిని వలన గ్రామం పరిశుభ్రంగా ఉండటమే కాక వర్మికంపోస్టు ఉత్పత్తి చేసి తద్వారా గ్రామ పంచాయతి ఆదాయం పొందవచ్చు అని నిర్వహణ ఎస్ హెచ్ జి సభ్యుల బాగస్వామ్యం, ఎస్డబ్ల్యూపిసి ప్రజల బాగస్వామ్యంతో జరిగేటట్లు ప్రజలకు అవగాహన కల్పించాలి అని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతిలో ప్రతి 1000 మందికి ఒక క్లాప్ మిత్ర ను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా గ్రామంలోని చెత్తను సైకిల్ రిక్షా ద్వారా సేకరించి ఎస్డబ్ల్యూపిసి షెడ్ దగ్గర తడిచెత్త పొడిచెత్త గా వేరుచేసి తడిచెత్త నుండి వర్మి కంపోస్ట్ తయారు చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఎం డి.ప్రసాద్, ఎన్ జి ఓ రామకృష్ణ, మండల పరిషత్ పరిపాలన అధికారి కె. సిద్దా రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, కొనకంచి సర్పంచ్ గోనెల దేవి, పంచాయతి కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది పాల్గొనడమైనది అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం సాయి హర్ష తెలిపారు.

## ఉచిత ఆయుర్వేద శిబిరానికి విశేష స్పందన



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శ్రీ ధనవంతరి ఆయుర్వేద చికిత్సాలయం ఆద్వ ర్యంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద చికిత్సా శిబిరానికి విశేష స్పందన లభించింది. శనివారం 4వ వార్డులోని గాలిగోపురం సమీపంలో నిర్వ హించిన వైద్యశిబిరంలో వైద్య నిపుణులు డాక్టర్ దివి పాంచజన్య కుమార్ ఆద్వర్యంలో ఈ శిబిరంలో 100 మంది పైగా రోగులను పరీక్షించి ఉచితం గా మందులు పంపిణీ చేశారు. ఎవిఎన్ ఆయుర్వేద పార్మసీ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో మోకాళ్ళ నొప్పులతో బాధ పడుతున్న రోగులను గుర్తించి ప్రత్యేక చికిత్స ద్వారా సూచనలు, సలహాలు అందచేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## డయేరియాకు కళ్ళెం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** డయేరియా వ్యాధి సోకకుండా పంచాయితీ పరిధిలో శానిటేషన్ పనులు శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఆదేశాల మేరకు గత 5 రోజులుగా ఇన్‌చార్జ్ ఈఓపిఆర్‌డి కమ్మిలి సుందరి ఆద్వ ర్యంలో పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. శానిటేషన్ పనులలో భాగంగా శనివారం 5,6,7 వ వార్డులలో సున్నం, బ్లీచింగ్ చల్లి, దోమల నివారణకు ఎబ్బెట్ మందును పిచికారి చేశారు.

## కొనసాగుతున్న వరద ఉధృతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గత 5 రోజులుగా కృష్ణమ్మకు వరద ఉధృతి కొనసాగుతూనే ఉంది. గడిచిన రెండు రోజులు 3 లక్షల క్యూసెక్ల పై చిలుకు సముద్రానికి విడుదల చేయడంతో కృష్ణమ్మ పరుగులు పెడుతూ సముద్రుడు చెంతకు చేరుతుంది. వరద ఉధృతికి మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామానికి రహదారి కోసం నిర్మించిన కాజ్వే కొట్టుకుపోవడంతో పడవ ప్రయాణం చేయాల్సిన పరిస్థితులు గ్రామస్థులకు ఏర్పాడ్డాయి. గ్రామం నుండి మండల కేంద్రం అయిన అవనిగడ్డకు ఏ పని మీద అయిన గ్రామస్థులు రావాలంటే పడవ ప్రయాణం తప్పనిసరి అయ్యింది. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన పడవలోనే గ్రామస్తులు, విద్యార్ధులు పలు పనులపై వచ్చే వారు బిక్కు బిక్కుమంటూ పడవ ప్రయాణం చేయవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. గడిచిన 10 సంవత్సరాలుగా ప్రభుత్వాలు, పాలకులు మారినా, ఆ గ్రామస్తుల పడవ ప్రయాణం మాత్రం తప్పడం లేదు. కాజ్వే వంతెన నిర్మాణం చేపడతామని ప్రభుత్వాలు మారిన సమయంలో ప్రజాప్రతినిధుల మాటలు నీటి మీద రాతలుగానే మిగిలిపోయాయి. శనివారం ఆక్విడేట్‌కు 6 అంగులాల వ్యవధిలో నీటి ప్రవాహం కొనసాగుతుంది.

# గురునానక్ కాలనీ, పటమటలలో కమిషనర్ ధ్యానచంద్ర పర్యటన









**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా సర్కిల్ 3 పరిధిలో ఉన్న గురునానక్ కాలనీ లోని ఫన్ టైమ్స్ క్లబ్, పటమటలోని ఖన్నా నగర్, ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫన్ టైంస్ క్లబ్ పర్యటించి, ఎక్కడన్నా చిన్నారులతో సంభాషించారు, వారు ఆడుతున్న ఆటల్లో అంత ర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. అక్కడున్న వారితో మాట్లాడి వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పటమటలోని ఖన్నా నగర్ ప్రాంతం పర్యటించారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని పారిశుద్ధ్య సిబ్బంది సక్రమంగా పారిశుద్ధ్య నిర్వహణ నిర్వహించాలని అన్నారు. ఖాళీ ప్రదేశాల యజమానులు తమ తమ ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ, ప్రజలకు ఎటువంటి సౌకర్యము కలగకుండా వర్షపు నీటి నిలువల దోమలు పేర్కొన్న చూసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలు విజయవాడ దగ్గర పాలిక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తో పాటు సర్కిల్ 3 జోనల్ కమిషనర్ శివరామకృష్ణ, డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ చీరన్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.







## సెలవు దినాల్లోనూ పనే...పని

### ఉపాధ్యాయులతో పని చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు....

### పట్టించుకోని అధికారుల నిర్లక్ష్య వైఖరి

**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలలు సెలవది నాల్లో కూడా నడుపుతున్నారనే సమాచారం మేరకు, ప్రైవేటు ఉపాధ్యాయ అధ్యాపకుల ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా నారాయణ, చైతన్య, తపోవన్ పలు ప్రైవేట్ పాఠశాలలు సెలవు దినాల్లో కూడా గేట్లు తెరచి అటు ఉపాధ్యాయులను,ఇటు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పిలిపించి క్లాసులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి నెలలో నాలుగు ఆదివారాలతో పాటు రెండవ శనివారం కూడా కలుపుకొని ఐదు రోజులు, పండగ సెలవులు ప్రభుత్వ ఉత్తర్వులు ఉపాధ్యాయులకు,విద్యార్థులకు మానసిక, శారీరక వత్తిళ్లను తగ్గించుకొని కుటుంబంతో కలిసి ఉండేలా సెలవ దినాన్ని ప్రభుత్వం ప్రకటించి ఉన్నది.కానీ ఈ సెలవు దినాన్ని కూడా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వారు హరించి వేసి,ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి వారిని వెట్టి చాకిరి చేయిస్తున్నారని కరిసే మధు ఆరోపించారు.జగ్గయ్యపేట ఎంఈఓ కి ఫోన్ చేయగా తాను ప్రైవేటు పాఠశాల యాజమాన్యానికి అనుకూలంగా మాట్లాడుతున్నరని ఆయన అన్నారు. సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ చేయగా కనీస స్పందన కరువైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో సెలవు దినాల్లో పనిచేయిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని,ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా శ్రమ దోపిడి నుండి ప్రైవేటు ఉపాధ్యాయులు అధ్యాపకులు ఐక్యంగా కలిసి ముందుకు రావాలని పి టి ఎల్ ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు సంబంధిత అధికారులను కోరారు.




## 13న రానున్న మందా కృష్ణ మాదిగ

### లక్షలాది మందిగా విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాలి

### ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలిషా మాదిగ పిలుపు

నందిగామ, మేజర్ న్యూస్ : నందిగామ నియోజకవర్గం ప్రెస్ క్లబ్లో మంగళపూడి నిఖిల్ మాదిగ ఆధ్వర్యంలో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ ముఖ్య నాయకుల ప్రెస్ మీట్ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరెల్లి ఎలీషా మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెరెల్లి ఎలీషా మాదిగ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పోరాటాల యోధుడు, రిజర్వేషన్లు వర్గీకరణ సాధకులు మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ (ఎంఆర్పీఎస్) స్థాపించి 30 ఏళ్లుగా ఎన్నో ఆటుపోట్లు, ఎదురు దెబ్బలు, జైలు జీవితాలు అన్నిటిని ఎదుర్కొని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరనే ప్రధాన లక్ష్యంగా చేసిన పోరాటాల ఫలితమేనని, సుప్రీంకోర్టు, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. తన పోరాట పటిమతో రిజర్వేషన్ల వర్గీకరణ సాధించి ఈనెల 13న, ఢిల్లీ నుంచి హైదరాబాద్ కి రాబోతున్న సందర్భంగా ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఎంఆర్పీఎస్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ లక్షలాది మందిని హైదరాబాద్ కు తరలించేలా పనిచేసి మందకృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి బంక రాజు మాదిగ, మార్కపుడి రామారావు, కోట బుల్లబ్బాయి, యద్దనపూడి ఏడుకొండలు, మంద యాకోబు, తంగిరాల పుల్లయ్య బాబు, కోట జయరాజు, మైలపోగు ఆదాము, జల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రతి బీజేపీ కార్యకర్త వారి ఇంటిపై

## జాతీయ పతాకాన్ని ఎగరవేయండి

**కోడూరు, మేజర్ న్యూస్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త వారి ఇంటి పైన జాతీయ జెండాను ఎగుర వేయాలని భాజపా అవనిగడ్డ నియోజకవర్గ కోకన్వీనర్ తుంగల వెంకటగిరి అన్నారు. శనివారం కోడూరు మండల భారతీయ జనతా పార్టీ సమావేశాన్ని ఆ పార్టీ అధ్యక్షులు వడుగు నాగబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగల వెంకటగిరి మాట్లాడుతూ అమ్మకు వందనం పేరు తో మొక్కలు నాటాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగిరి వేసిన తర్వాత సెల్ఫీ ఫోటో తీసి సోషల్ మీడియాలో అప్లోడ్ చేయాలని, మండల పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించాలని కోరారు. మాజీ ప్రధాని వాజ్పేయి వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి మండలంలో కూడా కార్యక్రమం చేపట్టాలని, జాతీయ, రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క కార్యకర్త క్రమశిక్షణతో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి దొండపాటి శ్రీనివాసరావు, కృష్ణా జిల్లా ఆర్టిఏ కన్వీనర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కొండవీటి రామకృష్ణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వనాథపల్లి వేణు, ఉపాధ్యక్షులు పేర్ని బాబురావు, దేవరకొండ సుబ్బారావు, సీనియర్ నాయకులు కోట సత్యనారాయణ,బండే ఆంజనేయులు, కొండవీటి సుబ్రహ్మణ్యం, పులిగడ్డ భాస్కరరావు, తోట రామాంజనేయులు, వంగవరపు జోషి, చిర్రావూరి అనిల్, శీలంశెట్టి కాకాని, అద్దేపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం





**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** పట్టణంలోని మాజీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు నివాస ఆవరణలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శని వారం సుదర్శన ఆల్వార్ తిరునక్షత్రం సందర్భంగా సామూహికంగా సుదర్శన అష్టకం పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, 21 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని భగవద్ రామానుజ గోష్టి ఆధ్వర్యంలో భక్తులు నిర్వహించారు. జిల్లా మాజి కేడీసీసీ బ్యాంకు చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావు సుధా రాణి దంపతులు కుటుంబ సభ్యులు స్వామివారి విశేష పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## నిత్యం దేవాలయాల సందర్శనతో సకల శుభాలు



**జగ్గయ్యపేట ఆగష్టు 10 మేజర్ న్యూస్ న్యూస్ :** నిత్యం దేవాలయాలలోని స్వామి అమ్మవాలను దర్శించుకోవడం ద్వారా సకల శుభాలు చేకూరుతాయని ఆధ్యాత్మికవేత్త తట్ట వెంకట శేష రంగ రామానుజం అన్నారు. పట్టణములోని అద్దాల బజారులో మహాలక్ష్మి అమ్మవారి మాడవీధులలో కొలువై ఉన్న శ్రీ వెండి మహాలక్ష్మి ఆలయంలో జరిగిన విశేష పూజల అనంతరం తట్ట రామానుజం భక్తులకు అనుగ్రహ సంభాషణ చేస్తూ భక్తులు నిత్యం దైవ నామస్మరణ దగ్గరలో ఉన్న ఆలయాలకు వెళ్లి స్వామి అమ్మ వాళ్లను దర్శించుకోవడం ద్వారా మేలు జరుగుతుందన్నారు. సనాతన సాంప్రదాయాలను పాటిస్తూ, సామూహికంగా జరిగే విశేష పూజలలో పాల్గొనడం ద్వారా భగవత్ అనుగ్రహం ద్వారా సుఖశాంతులు లభిస్తాయని అన్నారు. ఆధ్యాత్మిక పట్టణముగా 108 ఆలయాలతో కొలువై ఉన్న జగ్గయ్యపేట పట్టణంలో ఆధ్యాత్మిక గురువు తట్టా లక్ష్మీనరసింహాచార్యులు (టి ఎల్ ఎన్ ఆచార్యులు) వైష్ణవ ఆలయాలలో భగవద్ రామానుజ గోష్టి ఏర్పాటు చేసి సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం, విష్ణు సహస్రనామ పారాయణం, ఆండాళ్ తిరు పాసురాలు, నమ్మాల్వార్ దివ్య ప్రభంజన పారాయణ కార్యక్రమాలు భక్తులు పారాయణ చేసే విధంగా అనేక సామూహిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వారు చూపిన ఆధ్యాత్మిక , సనాతన సాంప్రదాయ, ధర్మ మార్గాలను అనుసరిస్తూ పలు దేవాలయాలలో సామూహికంగా భజన నామ సంకీర్తన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. పవిత్రమైన శ్రావణమాసం సందర్భంగా అమ్మవారికి పుష్పాలు సమర్పించి భక్తితో నమస్కరించిన అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వెండి మహాలక్ష్మి అమ్మవారి మహిళా భక్త బృందం, అమ్మవారి ఆలయ ప్రవేట్ కమిటీ ప్రతినిధులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 13న ఘనంగా ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీ



ఎదుర్కొని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణనే ప్రధాన లక్ష్యంగా చేసిన పోరాటాల ఫలితం.... 01-07-24 సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకర ణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది అని అన్నారు. తన పోరాట పటిమతో రిజర్వేషన్ల వర్గీకరణ సాధించి ఈనెల 13న, ఢిల్లీ నుంచి హైదరాబాద్ కి రాబోతున్న సందర్భంగా ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు.ఎమ్మార్పీఎస్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ లక్షలాది మంది తరలి హైదరాబాద్ కు వచ్చి మందకృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలికి సంఘీభావం తెలపాలని ఆయన విజ్ఞప్తి

**జగ్గయ్యపేట ఆగష్టు10 మేజర్ న్యూస్ :** మండలంలో చిల్లకల్లు గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమా వేశం ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు మాతంగి దావీదు మాదిగ ఇంటి వద్ద నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పోరాటాల యోధుడు, రిజర్వేషన్లు వర్గీకరణ సాధకులు మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 ఏళ్లుగా ఎన్నో ఆటుపోట్లు, ఎదురు దెబ్బలు, జైలు జీవితాలు అన్నింటిని

చేసారు. ఈ కార్యక్రమంలో అన్నేపాగా పవన్ కార్తీక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మాడుగుల అశోక్ మాదిగ, వత్సవాయి మండల ఎం ఎస్ పి కన్వీనర్ మాగి శీను మాదిగ, జగ్గయ్యపేట మండల కన్వీనర్ చింతిరాల గోపి మాదిగ, నియోజకవర్గ నాయకులు బండ్ల కిషోర్ మాదిగ, బంక ప్రభాకర్ మాదిగ, తోళ్ల రవి మాదిగ, జిల్లేపల్లి రమాకాంత్ మాదిగ, ముల్లంగి మధు మాదిగ, పాము మహేష్ మాదిగ, కరిసే స్వతంత్ర మాదిగ, మాతంగి రమేష్ మాదిగ, కంబాల బాబు మాదిగ, సిద్దు, గొర్రెపాటి సత్యం మాదిగ, రోలకంటి మనోజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి




### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షుడు కె. వి రమణ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్సీ ఎస్టీ అధికారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతన కార్యవర్గం పనిచేస్తుందని నూతన అధ్యక్షులు, కెవి రమణ (కడప జిల్లా) అన్నారు. గవర్నర్ పేటలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి హాజరైన అధికారులు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్లు, పదోన్నతుల అంశాలలో ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నూతన కార్యవర్గం అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వంతో సంప్రదింపులకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. రోస్టర్ పాయింటును కచ్చితంగా అమలు చేసి రిజర్వేషన్ ఆధారం గా త్వరితగతిన పదోన్నతలు కలిపించాలని ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వస్తామన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఏర్పడిన నూతన ప్రభుత్వానికి అన్నివిధాల సహకరించి అభివృద్ధి భాగస్వామ్యులం అవుదామని అన్నారు. ప్రతి సభ్యునికి కార్యవర్గం అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. సంఘ సహాధ్యక్షులుగా హెచ్.డి. ఈరన్న (కర్నూలు), వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి. రత్న ప్రసాద్ (గుంటూరు), ప్రధాన కార్యదర్శిగా ఎం. సునీల్ కుమార్ (అమరావతి), కోశాధికారిగా సిహెచ్ ఆనంద్, మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఎన్టీఆర్ జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జె. సునీత, ఉపాధ్యక్షులుగా శివరాముడు, కె. అమలాకుమారి, సంయుక్త కార్యదర్శులుగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగంలో సబ్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ నవీన్ కుమార్ లతో సహా రాష్ట్ర కమిటీ లో వివిధ పదవులకు ఎన్నికైన 18 మంది, ప్రాంతీయ కమిటీలలో 24 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నూతన కార్యవర్గం మూడు సంవత్సరాల పాటు పదవి బాధ్యతలు నిర్వహిస్తుంది. ఎన్నికల పరిశీలకులుగా శంకర్ నాయక్, రాఘవులు, విజయుడు వ్యవహరించారు. నూతన కార్యవర్గానికి ఉద్యోగ సంఘాల జె ఎ సి చైర్మన్ కె.వి. శివారెడ్డి, అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఎన్జిఓ సంఘ ప్రధాన కార్యదర్శి సిహెచ్ పురుషోత్తమ నాయుడు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ అభినందనలు తెలిపారు.

# సచివాలయ వ్యవస్థలో మార్పులపై ఉద్యోగ సంఘాలతో సమావేశం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో మార్పులపై ఉద్యోగ సంఘాలతో సమావేశం నిర్వహించాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వర రావు అన్నారు.ఈ మేరకు ఆయన శనివారం గాంధీనగర్‌లోని ఓ హోటల్లో విలేకరుల సమావేశం జరిపారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో మార్పులు చేసే ఆలోచన చేస్తున్న నేపథ్యంలో సదరు ప్రక్రియలో భాగంగా ఉద్యోగ సంఘాలతో కూడా సమావేశం నిర్వహించి క్షేత్ర స్థాయి వాస్తవ పరిస్థితులను ఉద్యోగుల యొక్క అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని మార్పులను చేపట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. మా విన్నపాన్ని పరిగణలోకి తీసుకుని పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి మార్పులు చేయవలసిందిగా కోరుతున్నామని, అదే విదంగా సచివాలయ వ్యవస్థ లో మార్పులు మేము స్వాగతిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములై ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నాగ మోహన్, సురేష్, దామోదర్ రెడ్డి, వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# జగ్గయ్యపేటలో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తాం

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట ఆగష్టు 10 మేజర్ న్యూస్ :** ఆగస్టు 15వ తేదీన పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు. శనివారం పట్టణంలో విజయవాడ రోడ్‌లోని కమల సెంటర్ వద్ద గతంలో నిర్వహించిన పాత అన్న క్యాంటీన్ భవనాన్ని స్థానిక కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊ,మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ వైసిపి హయాంలో ఎలాంటి అభివృద్ధి చేయకపోగా పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను ఆపేసిన అసమర్ధ చేతకాని ప్రభుత్వమని విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన 24 గంటల్లోనే చరిత్రలో నిలిచిపోయేలా 5 ఫైళ్లపై సంతకాలు చేశారని, అందులో అన్నా క్యాంటీన్ పునఃప్రారంభం 5 ఫైల్‌పై సంతకం చేయటం హర్షణీయమన్నారు. అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ఆగస్టు 15వ తేదీన ప్రారంభించి పేదలకు అన్నదానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నకిరికంటి వెంకట్, కర్ల జోజి, కటికల అనిల్, కొర్రకూటి సైదులు, కావేటి కృష్ణ పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగరేద్దాం..

### దేశం పట్ల మనకున్న గౌరవాన్ని చాటుకుందాం....




**జగ్గయ్యపేట ఆగష్టు 10 మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతీ ఇంటి పై త్రివర్ణ పతాకాన్ని కుటుంబ సమేతంగా ఎగరవేసి స్వరాజ్యం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలను మన భావి తరాలకు అందిద్దాం. ఈ కార్యక్రమం చేసి ఒక సెల్ఫీ తీసుకొని haragartiranga.Comలో మీ సెల్ఫీ ని షేర్ చేయాలి. ప్రజలు, కార్యకర్తలు ఈకార్యక్రమాన్ని జయప్రదం చెయ్యగలరని కొరుతున్నాం అని జగ్గయ్యపేట సీనియర్ నాయకులు జిల్లా కోర్ కమిటీ సభ్యులు కీసర రాంబాబు, జగ్గయ్యపేట నియోజకవర్గ కన్వీనర్ మన్నె శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపగా శ్రీకాంత్, నియోజకవర్గ కో కన్వీనర్ బొడ్డు మల్లికార్జునరావు, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి కల్లూరు శ్రీవాణి, జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు గోలి రాఘవేంద్రరావు, జగ్గయ్యపేట మండల అధ్యక్షులు చేపూరి చారి, వత్సవాయి మండల అధ్యక్షులు పాపినేని వీరబాబు, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు అప్పారావు. నందిగామ రూరల్ (జగ్గయ్యపేట) మండల అధ్యక్షుడు కోవెలమూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999